ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

సంపుటి 11 : సంచిక 153 * సికిందరాబాద్ 7—3—1971 ఆదివారం * 8 పేజీలు : 18 పైసలు

బొంబాయి, ట్రివేండ్రం నియోజక వర్గాలలో 55 శాతం పైగా పోలింగ్

పూనాలో 70శాతం మేరవోటింగ్: మరి 49స్థానాలకు ఎన్నికలపూర్తి

ఐదవ రోజు పోలింగ్ ప్రశాంతంగా పూర్తి

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

లోకసభ అర్ధాంతర ఎన్నికలు ఐదవ రోజు నిన్న బీహార్‌లో హింసాయుత చర్యలు మినహా మిగిలిన ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినది.

బీహార్‌లో మూడవ దశ పోలింగ్ సందర్భంగా దౌర్జన్య చర్యలు జరిగాయి. మూడు పోలింగ్ కేంద్రాలపై సాయుధ దుండగులు జరిగాయి. ఒక పోలింగ్-కేంద్రం వద్ద కత్తిపోటు సంఘటన, మరో పోలింగ్ కేంద్రంపద్ద కాల్పుల సంఘటన జరిగాయి.

ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హరియానా, ఒరిస్సా, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీగఢ్, దాదర్‌నగర్ హవేలీలలో వోటింగ్ పూర్తయినది బీహార్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో దాదాపు పోలింగ్ పూర్తయింది

అస్సామ్, గుజరాత్, నాగాలాండ్‌లలో పోలింగ్ మొన్ననే పూర్తయినది.

ఢిల్లీలో 65 నుండి 70 శాతం దాకా పోలింగ్ జరిగినది.

పంజాబ్‌లని ఐదు నియోజక వర్గంలో 75 నుండి 80 శాతం దాకా పోలింగ్ జరిగినది ఇతర నియోజక వర్గాలలో 60 శాతం వోట్లు పోలైనాయి

రిపబ్లికన్ మంత్రి శ్రీ నందా పోటిచేస్తున్న కైతాల్ నియోజకవర్గంలో 62 శాతం వోట్లు పోలైనాయి

ఒరిస్సాలో అసెంబ్లీకి పార్లమెంట్‌కు కూడా పోలింగ్ ప్రశాంతంగా ముగిసినది

న్యూఢిల్లి మార్చి 6 [యు.ఎన్ ఐ]

మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ.కె గోపాలన్, ఎన్ ఎస్. పి. నాయకుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్, దక్షిణశాఖ మాజీ మంత్రి శ్రీ పి కె. కృష్ణమీనన్, ప్రముఖపారిశ్రామికవేత్తటాటా ప్రభృతులు పోటి చేస్తున్న నియోజకవర్గాలతోసహా మొత్తం 49 నియోజక వర్గాలలో నేడు పొలింగ్ పూర్తి అయినది.

లోకసభ అర్ధాంతర ఎన్నికల అరవ పర్యటన కార్యక్రమం నేడు పూర్తి కావడంతో ఇక 140 స్థానాలలో మాత్రమే పోలింగ్ జరగవలసి ఉన్నది.

నేడు పోలింగ్ జరిగిన ప్రాంతాలలో మొత్తం 55 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకున్నారు చెదురుమదురు సంఘటనలను మినహాయిస్తే నేడు కూడా పోలింగ్ ప్రశాంతంగానే సాగిపోయినది

రాజ్యసభలోని అధికార కాంగ్రెస్ నాయకుడు శ్రీ మోహన్‌ధారియా పోటిచేస్తున్న పూనా నియోజకవర్గంలోనే మిగతా అన్ని చోట్లకంటె అధికంగా పోలింగ్ జరిగినది ఆ నియోజకవర్గంలో 70 శాతం మంది తమ వోటు హక్కును వినియోగించుకున్నారు.

బొంబాయిలోని ఐదు నియోజకవర్గాలలో 60 శాతంగా వోట్లు పోలైనట్లు అంచనా వేసారు. కార్మికుల పేటలలో అధికంగా వోట్లు పోలైనాయి.

మహారాష్ట్రలోని 46 నియోజకవర్గాలలోను ఒక్క నాగపూర్‌లో మాత్రం ఎన్నిక జరగవలసి ఉన్నది ఈ బర్‌గాడ్ రిపబ్లికన్ పార్టికి చెందిన అభ్యర్థి హరిదాస్ ఆనలా మృతి చెందిన కారణంగా ఆనియోజక వర్గంలో పోలింగ్ వాయిదా పడినది బొంబాయిలో వెర్నాండెజ్ టాటాల మధ్య పోటి జరిగింది.

కేరళలోని 19 నియోజక వర్గాలలోనూ నేడు పోలింగ్ జరిగిన పది నియోజకవర్గాలలో 66 శాతం 80 శాతంవరకు వోటర్లు తమ వోటుహక్కు వినియోగించుకున్నారు. మిగతా తొమ్మిది నియోజకవర్గాలలోనూ ఈనెల 9వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

రక్షణశాఖ మాజీమంత్రి పి కె కృష్ణమీనన్ ఏ ఎస్ పి నాయకుడు శ్రీ దామోదరన్‌పోటి మధ్య పోటిజరుగుతున్న త్రివేండ్రం నియోజకవర్గంలో జరిగిన స్వల్పమైన ఘర్షణను మినహాయిస్తే పుకార్ల మీద పోలింగ్ ప్రశాంతంగానే జరిగినది

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీఎకెగోపాలన్‌పోటిచేస్తున్నతాల్లాట్ నియోజకవర్గంలోకూడా నేడు పోలింగ్ పూర్తిఅయినది. శ్రీ గోపాలన్‌కు వ్యతిరేకంగా ఉత్తరకాంగ్రెస్ నేతృత్వంలోని సమైక్య విద్యార్థులు విస్మరించి కలసి పనిచేసాయి

నాగాలాండ్‌లోని ఒకేఒక నియోజక వర్గంలో గత అరుదోజులుగా జరుగుతున్న పోలింగ్ నేడతో పూర్తి అయినది

భారీ ఇంజనీరింగ్ శాఖ ఉపమంత్రి మహమ్మద్ ఖురేషి పోటిచేస్తున్న శ్రీనగర్‌లోని అనంతనాగ్ నియోజకవర్గంలో సుమారు 65 శాతం వోట్లు పోలైనాయి.

రాజస్థాన్‌లోని 23 లోకసభ నియోజక వర్గాలలో 21 స్థానాలకు చెందిన 476 అసెంబ్లి నియోజకవర్గాలలోనూ నేడు పోలింగ్ పూర్తి అయినది.

నగరంలో పోలింగ్ 50శాతంకన్న తక్కువ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6

లోకసభ అర్ధాంతర ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిన్న జరిగిన పోలింగ్‌లో, పంటనగరాలలో 50 శాతం కన్న తక్కువగా వోట్లు పోలైనవని అందరూ పేర్కొన్నారు.

హైదరాబాద్ నియోజకవర్గంలో ఎనిమిది మంది అభ్యర్థులు నిలిచారు హైదరాబాద్ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థుల మధ్య పోటి జరిగినప్పటికి హైదరాబాద్ స్థానానికి తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి డాక్టర్ జి విస్వేశ్వర్, అధికార కాంగ్రెస్ మజీస్ ఉభయపార్టీల మద్దతుతో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటిచేసిన శ్రీ బద్రుద్దీన్‌తయ్యబ్జిమధ్యనే ప్రధానంగా పోటిజరిగినట్లు కనిపిస్తున్నది సికిందరాబాద్ నియోజకవర్గంలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎం. ఎం హవీస్ అధికారకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె లక్ష్మీనారాయణ యూపి ఎస్ ఎస్.పి అభ్యర్థి శ్రీ బి దీపిశాల్ పిట్టి మధ్య ప్రధానంగా పోటి జరిగింది

ఎలక్షన్‌కమీషన్ ప్రతినిధులుగావచ్చిన పరిశీలకులు పంట నగరాలలో కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాటు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు

పంటనగరాలలోనివివిధపోలింగ్ కేంద్రాలలోపోలింగ్ శాతం కనిస సాయి18శాతం నుండి గరిష్ట సాయి 91శాతం వరకు ఉన్నది.

హైదరాబాద్ నియోజక వర్గంలోని బోయగూడ పోలింగ్ కేంద్రంలో 98 శాతం వోట్లు పోలైనవని అదే నియోజకవర్గంలోని దిల్‌కుషాలో మహిళల పోలింగ్ కేంద్రంలో 18 శాతం మాత్రమే వోట్లు పోలైనవని

సికిందరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసరు అయిన మునిసిపల్ కార్పొరేషన్ కమిషనరు శ్రీ సి ఎస్ శాస్త్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, తమకు అందిన సమాచారం ప్రకారం పంటనగరాలలో 50 శాతంకన్న తక్కువగా వోటుపోలైనవని తెలిపారు

హుసేనిఆలమ్ ప్రాంతంలోని పురుషుల పోలింగ్ కేంద్రంలో సుమారు 82 శాతం వోట్లు పోలైనవని ఆయన చెప్పారు

పోలింగ్ ఉదయం చాలా మందకొడిగా ప్రారంభమై, వగలు 11 గంటల తర్వాత పుంజుకున్నది.

బేగంపేటలోనికక పోలింగ్ కేంద్రంలో మొత్తం వోటర్లు 1081 మంది కాగా, సాయంత్రం 4.60 గంటల వరకు 450 మంది మాత్రమే వోటు చేశారు: దానికి సమీపంలోని ఎల్లో పోలింగ్ కేంద్రంలో 990 మంది వోటరుకు 280 మంది వోటు చేశారు అక్కడే మరో పోలింగ్ కేంద్రంలో 909 మందిలో 290 మంది వోటుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా బేగంపేటలోని పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం 12-30 గంటలకు వోటుచేశారు

నల్లకుంటలోని పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 4-35 గంటలకు 60 శాతం వోట్లు పోలైనవని.

మీనన్‌కు ప్రచారం చేస్తున్న కార్యకర్తపైదాడి

విజయవాడ, మార్చి 6 (యు.ఎస్.ఐ)

ఇక్కడ పజాతాబాదీ ప్రాంతంలో ఈ ఉదయం అండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పి. కె కృష్ణమీనన్ కార్యకర్తలైన వి.ఎన్ వి కార్యకర్తలైన మధ్య చెలరేగిన ఘర్షణలో శ్రీ మీనన్ అనుయాయి శ్రీ రామచంద్రన్ నాయర్‌కు గాయాలు తగిలాయి ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు పెట్టారు.

వోటుహక్కులేని బ్రహ్మచారులు

ఉగిడలిపూర్ ఇస్టరీలోని కొన్ని గ్రామాలలో పెళ్లికాని వారు వారు ఎంత వయస్సుకల వారయినా వోటు హక్కు వినియోగించుకోవడానికి వీలులేదు కులపెద్దలు పెటిన ఈ కట్టుదిని ఈసారి అర్ధాంతర ఎన్నికలలో తొలగించారు

హజారీబాగ్ జిల్లా నియోజకవర్గంలో పొరాణి పర్కాలోని ఐక గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో నిన్న ఉదయం 126 సంవత్సరాల వృద్ధుడు పొమారీ దుపాధ్ తొలుత వోటు వేసారు పోలింగ్ కేంద్రానికి ఆయన స్వయంగా నడిచివచ్చి వోటు వేశారు

బొంబాయి: కొల్హాపూర్ నియోజకవర్గం లోని రెండు గ్రామాలలో 114 సంవత్సరాల వయస్సుగల దత్తజాదవ్ 102 సంవత్సరాల వయస్సుగల కృష్ణజాదవ్ ఇద్దరు తమ మనుమళ్ల భుజాలపై ఎక్కి పోలింగ్ కేంద్రానికి వచ్చి వోటు వేశారు. వీరు ఇరువురూ అందులే

పూనా, పూనా నగరంలో దాదాపు పది పోలింగ్ కేంద్రాలలో ఇదయిన పోలింగ్ ప్రారంభంలో చక్కగా ఓటర్లు వచ్చి బ్యాలెట్ పెట్టెలకు హారతులిచ్చి పూజ చేసారు

ఈసారి బొంబాయిలో డోంబివిలీలో ప్రజాసోషలిస్టుపార్టీ వారు ఏర్పాటు చేసుకున్న ఎన్నికల కార్యాలయాన్ని ఇన సంబంధంతో ఆక్రమించుకున్నప్పటికి ఎవరు ప్రతిపటించలేదు

బ్యాలెట్ పెట్టెల అపహరణ

దండీగఢ్: మధ్యప్రదేశ్‌లోని నియోజక వర్గంలోని దుర్వా గ్రామంలో పోలింగ్ సాగుతుండగా కొందరు నాయుధ గుండాలు బ్యాలెట్ పెట్టెను బలవంతంగా ఎత్తుకునిపోయారు పోలింగ్ 9వ తేదీకి వాయిదా వేసారు

గురూవ్ నియోజకవర్గంలోని ధరోరా గ్రామంలోకూడా కొందరు దుండగులు బ్యాలెట్ పెట్టెను ఎత్తుకొనిపోయినందువల్ల ఎన్నికలు 9వ తేదీకి వాయిదా వేసారు

పనిద్ర కికెట్ ఆటగాడు పటౌడీ నవాబు ఈ నియోజకవర్గంనుండి పోటిచేస్తున్నారు

* * *

అలహాబాదుకు 61 మైళ్ళ దూరంలో కోనోపార్ గ్రామంలో రామనరేశ్ పాండే అను 46సంవత్సరాల వోటరు బ్యాలెట్ పెట్టెలో వోటు వేయబోతు బెటిలో వోటు కాగితం ఉండగానే గుండె ఆగిపోయి మరణించారు

* * *

పాటియాల నియోజకవర్గంలోని బ్రాస్ గ్రామంలో వోటర్లందరూ ఎన్నికలను బహిష్కరించారు ఈ గ్రామాభివృద్ధినమ్మలను గురించి ప్రతిపక్షంగానీ, మిగతా రాజకీయపార్టీలుగానీ, శ్రద్ధవహించనందువల్ల ఈ చర్య తీసుకొన్నారు

చండీగఢ్‌లో మారుపేరుతో ఓటు వేసిన ఇద్దరి అరెస్టు

చండీగఢ్, మార్చి 6 (యు ఎన్ ఐ)

నిన్న చండీగఢ్ నియోజకవర్గంలోని గ్రామాలలోనూ, కార్మిక ప్రాంతాలలోనూ జరిగిన పోలింగ్‌లో మారు పేరుతో ఓటు చేసినవారు సంఖ్య హెచ్చుగాఉందని చెప్పబడిన పార్లమెంటు సభ్యుడు జనసంఘ్ అభ్యర్థి శ్రీ శ్రీచంద్ గోయల్ అరోపించారు.

అదలాఉండగా పట్టణప్రాంతంలో ఒక పోలింగ్ బూత్‌లో మారు పేరులో ఓటు వేయటానికివచ్చిన ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్లు చండీగఢ్ ఎన్నికల అధికారి ప్రకటించారు.

నౌకాదళాధిపతి నందా ఇండోనేషియా సందర్శన

న్యూఢిల్లి మార్చి 6

భారత నౌకాదళ సిబ్బంది అధిపతి అడ్మిరల్ ఎస్ ఎమ్ నందా మొన్న ఇక్కడనుండి బొంబాయి మీదుగా ఇండోనేషియా రాజధాని జకార్తాకు వెళ్ళారు ఇండోనేషియా నౌకాదళం ఆతిథ్యం అడ్మిరల్ నందాను అడ్మిరల్‌నందాపేరిట అయన సతీమణి శ్రీమతి నౌషాతా నందా కూడా ఉన్నారు.

ఆయన అక్కడ ఎనిమిది రోజుల పాటు ఉంటారు అడ్మిరల్ నందా ఇండోనేషియా నౌకాదళం తాలూకు నౌకలనూ ఇతర సంస్థలనూ సందర్శిస్తారు ఆయన ఇండోనేషియాదళ సిబ్బంది అధిపతి వైస్ అడ్మిరల్ ఆర్ సుదోమోనూ, ఇండోనేషియా నౌకాదళం తాలూకు ఉన్నతాధికారులనూ కలుసుకుంటారు.

నేడు 31 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లి మార్చి 6 (యు.ఎన్ ఐ)

రేపు మొత్తం 31 నియోజక వర్గాలలో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతాయి రేపటి ఎన్నికలలో పాల్గొంటున్న ప్రముఖులలో కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ క. పాను మంతియ్య: విద్యాశాఖామంత్రి శ్రీ పి కె ఆర్ వి రావు, హోం విమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ మ ఉ నరోన మహిషి, మార్క్సిస్టు నాయకుడు శ్రీపి రామమూర్తి ఉన్నారు

రేపు ఎన్నికలు జరిగే 31 నియోజక వర్గాలకు మొత్తం 121 మంది అభ్యర్థులు పోటి చేస్తున్నారు

జమ్మూకాశ్మీర్‌లో, ఒకటి ఫిరోజ్‌పూర్‌లో 14, మణిపూర్‌లో ఒకటి, త్రిపురలో రెండు మిజోనాడులో 18, నియోజకవర్గాలకు రేపు పోలింగ్ జరుగుతుంది

తమిళనాడులో లోకసభ ఎన్నికలతో పాటు 7వ అసెంబ్లీ స్థానాలకుకూడా ఎన్నికలు జరుగుతాయి

తమిళనాడులో 26 లోకసభ స్థానాలకు మార్చి 1, 4వ తేదీలలో ఎన్నికలుముగిశాయి

తమిళనాడు అధికార కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్ కూడా రేపు జరిగే లోకసభ ఎన్నికలలో ఒక అభ్యర్థి

శ్రీ వి రామమూర్తి శ్రీ స్వామినాథన్ మధురై నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థులు ఇక్కడి ప్రతిపక్ష కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ చిన్నకడుపు తేవర్ 1967 మార్చిలో ఎన్నికలో శ్రీ రామమూర్తి శ్రీ తేవర్‌ను అత్యధిక ఓట్లకు పైగా మెజారిటితో వోడించారు

తిరుపూర్‌లో రేపు రెండు లోకసభనియోజక వర్గాలలోనూ పోటి ప్రధానంగా అధికార కాంగ్రెస్ మార్క్సిస్టువాదుల మధ్య ఉంటుంది

9 నుండి విద్యార్థులు స్కూళ్ళకు హాజరు

హైదరాబాద్ మార్చి 6 (యు ఎస్ ఐ)

లోకసభ ఎన్నికలలో పజాసమితి అభ్యర్థుల విజయానికి ప్రచారోద్యమంలో పాలొనేనిమిత్తం నగరంలోని విద్యార్థులు పాఠశాలలు బహిష్కరించాలని పిలుపు నిచ్చిన విద్యార్థిసంఘం నిన్న ఎన్నికలు ముగిసినందున పాఠశాలల బహిష్కరణను రద్దుచేస్తూ నెలవుల అనంతరం ఈ నెల 9వ తేదీనుండి విద్యార్థులు పాఠశాలకు పోవడం తప్పనిసరి నేడు ప్రకటించారు

కొలంబోలో అమెరికా రాయబారి కార్యాలయంపై దాడి

కొలంబో మార్చి 6 (రాయిటర్)

ఇక్కడి అమెరికన్ రాయబార కార్యాలయంపై సుమారు 150 మంది ప్రజలు మందల కొలదులలో దాడిజరిపి రెండు కార్లను తగులబెట్టారు. మరో ఐదింటిని నష్టపరచారు

ఈ సందర్భంలో పోలీసులతో జరిగిన సంఘర్షణలో ప్రజలు ఒక ఇనస్పెక్టరును కత్తితో పొడిచారు మరొకరిని గాయపరిచారు

హిందూ మహాసముద్రంలో అమెరికా బిటన్ లపై కొత్త సైనికదళాల ఏర్పాటు పట్ల విరసనగానూ, లావోస్‌లో అమెరికా జోక్యంపట్లని రసగానూ గత నెలలో ప్రజలు పెద్ద ఎత్తున కొలంబోలో రెండుసార్లు ప్రదర్శనలు జరిపారు

కాంగ్రెస్‌కు 300 సీట్లు రాగలవనజగజీవన్‌రామ్ ఆశాభావం

న్యూఢిల్లి మార్చి 6 (యు.ఎన్ ఐ)

అర్ధాంతర ఎన్నికలలో తమ పార్టి సుమారు 300 లోకసభ స్థానాలను గెల్చుకుంటుందని అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు

బీహారులో తమ పార్టి సుమారు 35 సీట్లు ఎస్తాయని ఆయన అన్నారు ఉత్తర ప్రదేశ్‌లో 50 నుండి 60 సీట్లు వరకు రాగలవని ఆయన అన్నారు

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరా నిషేధానికి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి మార్చి 6 (రాయిటర్)

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు తదితర యుద్ధ సామగ్రి అమ్మకాలను వెంటనే ఆపివేయాలని సమితి అధ్యక్షులైన వలసపాలన నిర్మూలన వ్యవహారాల సంఘం అన్ని దేశాలకు విజ్ఞప్తిచేసినది

ఈ సంవత్సరం ఆరంభంలోనే అమెరికా, బ్రిటన్‌లు ఆ సంఘం నుండి నిష్క్రమించాయి

దక్షిణాఫ్రికా నౌకాదళానికి పౌరులు సరఫరాచేయాలనే బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయంపై చర్చ జరపడానికి ఆ సంఘం నిన్న ఇక్కడ సమావేశమైనది

మలేసియా సిప్కార్మణ

న్యూఢిల్లి: హిందూ మహాసముద్రంలో భద్రత ఏర్పాటుగురించి చర్చించేందుకు జరిపే సమావేశం కామన్వెల్త్ ప్రధానుల సభ ఏర్పాటు చేసిన సంఘంనుండి మలేసియా నిష్క్రమించినది.

జీపు ప్రమాదంలో మార్క్సిస్టు అభ్యర్థికి తీవ్రంగా గాయాలు

బర్హంపూర్ మార్చి 6 (పి టి ఐ)

పశ్చిమ బెంగాల్‌లో బర్హంపూర్ నియోజక వర్గంనుండి అసెంబ్లీకి పోటిచేస్తున్న మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ ప్రాణరంజన్ లోదరి నేడు జీపు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినారు

అపస్మారక స్థితిలో అయనను ఆస్పత్రిలో చేర్చారు. అయనకు తలభాగ స్వల్ప పగుళ్ళనదని అయన పరిస్థితి మెరుగవుతున్నదని డాక్టర్లు చెప్పారు

ఎన్నికల కమిషన్ అధికారి సాయిన్ మృతి

లక్నో మార్చి 6 (యు ఎన్ ఐ)

రాయ్‌బరేలీలో ఎన్నికల పర్యవేక్షకుడికి నిల్చిన ఎన్నికల కమిషన్ ఉపకార్యదర్శి శ్రీ పి పి సాయిన్ నిన్న మధ్యాహ్నం రాయ్‌బరేలినుండి లక్నోకు తిరిగి వస్తూ దారిలో కారు లో హృద్రోగంతో మరణించారు

అంతకుముందు రోజునుండియుఅయన హృద్రోగంతో బాధపడుతున్నారు.

అర్ధాంతర ఎన్నికలు సూచికలు వీచికలు

హైదరాబాద్ మార్చి 6

అనంతపురంజిల్లా హిందూపురం పార్లమెంటరీ నియోజక వర్గంలోని చందదంగర్ట పోలింగ్ స్టేషన్‌లో ఒక్కవోటరుకూడావోటు వేయలేదు ఈ గ్రామంలో మొత్తం 984 వోటర్లు ఉన్నారు.

నల్లగొండజిల్లా మిర్యాలగూడా నియోజక వర్గంలోని చందుపట్ల గ్రామంలోని మొత్తం 1402వోట్లలో ఏడుగురుమాత్రమే వోట్లు వేసారు రావిపహాడ్ గ్రామంలో ఐదుశాతం మాత్రమే పోలింగ్ జరిగింది. ఈ గ్రామాలలో విప్లవ కమ్యూనిస్టుపార్టీ పాలక్యం అధికం-ఎన్నికలు బహిష్కరించాలని ఈ పార్టి పిలుపు ఇచ్చినది.

ధనుర్బాణాలతో పోలింగ్ కేంద్రానికి

భద్రాచలం (రిజర్వుడు నియోజక వర్గంలోని గిరిజనవోటర్లు తమ సంప్రదాయ సిద్ధమైన దుస్తులు ధరించి వోటు వెయ్యడానికి వచ్చారు పామిడిపాడు ప్రాంతం గిరిజనులు విల్లంబులతోనవో పోలింగ్ కేంద్రాలకు బాణ ముందుగా వచ్చి, బారులు తీర్చి ఓపికగా నిల్చున్నారు.

పేరు లేదనేసరికి ఆశాభంగం

విజయవాడలో, పరిసర ప్రాంతాలలో వోటుచెయ్యడానికి వచ్చిన పెక్కు మందికి ఆశాభంగం కలిగింది బాక్సు పేర్లు వోటర్ల జాబితాలో లేవని పోలింగ్ అధికారులు చెప్పగా. వాళ్ళు నిరాశ చెంది తిరిగిపోయారు.

విజయవాడ గుడివాడ, మచిలీపట్నం నియోజకవర్గాలలో మధ్యాహ్నం నుండి పోలింగ్ మమ్మరంగా సాగింది. వోటర్లు జట్టుజట్టుగా అలంకరించిన ఎడ్లబండలలో పోలింగ్ కేంద్రాలకు వచ్చారు.

వాగ్దానం చెల్లించడానికి ప్రయత్నమై ఫలితం

నిత్య వాదపాను అనే వాగ్దానాన్ని "అక్షరాలా" చెల్లించడానికై చండీగఢ్‌లో ఒక స్వేచ్ఛరాలు బ్యాలెట్ పెట్టెలో వేయకుండా వెనుకకు తీసికెళ్ళి తన అభిమాన అభ్యర్థి చేతిలో పెట్టడానికి ప్రయత్నించినది.

ఆ వృద్ధురాలు బ్యాలెట్ పత్రాన్ని పెట్టెలో వేయకుండా వెనుకకు తిరుగుతున్న సంగతిని గుర్తించిన ప్రిసైడింగ్ ఆఫీసరు గబగబా నడచిపోయి అమెను పట్టించగా. నా కిష్టమైన అభ్యర్థిగుర్తుపై ముద్రా వేశాను కదా ఇక ఈ కాగితం మీ కందుకు: అని అమాయకంగా అన్నది ఆమె. నా వోటును జాగ్రాసం చేశాను దీన్ని మా అభ్యర్థికి ఇస్తే సంతోషిస్తాడు నా మాట చెల్లించుకోవడానికి అంతకంటె మంచి దుఃఖవేది, అన్నది ఆ వృద్ధురాలు

ముద్రారాక్షసాలగమ్మత్తు

వోటర్ల జాబితాలో రకరకాల అచ్చు తప్పులు గమ్మత్తుగా ఉన్నాయి వోటర్ల జాబితాలో పేరు చివరన ఆ వ్యక్తి పురుషుడా, స్త్రీయా అని తెలిపే పొడి అక్షరాలు ఉంటాయి.

హైదరాబాద్ పాతబస్తీలోని మైసారం ప్రాంతంలో పోలింగ్ కేంద్రానికి వచ్చిన మహిళలు కొందరి పేర్ల చివర "పురుషుడు" అని తెలిపే పొడి అక్షరాలు ఉండడంవల్ల ఆ స్త్రీలు వోటు చెయ్యడానికి పోలింగ్ అధికారులు అనుమతించలేదు.

హైదరాబాద్‌లో మరో వోటరుకు విచిత్రమైన అనుభూతి కలిగింది. మధ్య వయస్కుడైన ఆమెను పోలింగ్ కేంద్రానికి వెళ్ళగా. అతని వయస్సు 26 సంవత్సరాలని వోటర్ల జాబితాలో ఉన్నందుకు మనిషి నవ్వులతో సంబరపడ్డారు కాని ఆ సంతోషం మరుక్షణంలో మచ్చుకైనా కనిపించలేదు అతనిపేరు కిందనే ఉన్న తన భార్య పేరుప్రక్కన ఆమె వయస్సు 45 సంవత్సరాలని వోటర్ల జాబితా బాబి చెబుతున్నందుకు అతనికి దిగ్భ్రాంతి కలిగింది

వోటు చెయ్యడానికి వికలాంగుల అనక్తి

నగరంలో వంచిబుర్జ్ వద్ద పోలింగ్ కేంద్రానికి 80 ఏళ్ళ వృద్ధుడెనే అందుడని కుర్చీలో మోసుకొని వచ్చారు మరోవ్యక్తి సహాయంతో అ గుడ్డివాడు వోటు చేసాడు అందులేని ఇదరు మహిళలుకూడా వోటు చేశారు వారిలో ఒక శ్రీ బాదర్‌మాట్ ప్రాంతంలోను రెండవ శ్రీ తిరుమలగిరిలోను వోటుచేశారు

రామగోపాల్‌పేటలో 6తాధిక వృద్ధుడొకడు వోటు చేశారు అతనిపేరు రామ్ చందర్‌సింగ్. అతని వయస్సు 104 సంవత్సరాలు

హైదరాబాద్‌లో 90 సంవత్సరాల వృద్ధులు ఇద్దరు వోటు చేశారు

మహిళల ముందడుగు

నగరంలో అనేక పోలింగ్ కేంద్రాల వద్ద పురుషులకన్న స్త్రీలు అధిక సంఖ్యలో కనిపించారు యువతులు మధ్య వయస్కులు. ముదుసలులు. మొదలైన వర్గాలకుచెందిన మహిళలు పోలింగ్ కేంద్రాల ముందు బారులుతీర్చి నిల్చున్నారు. వారిలో కొందరు పనిబిడలను చంకనెత్తుకొని వచ్చారు

పాత బస్తీలో పెక్కు పోలింగ్ కేంద్రాలవద్ద బురకా స్త్రీలు క్యూలో నిల్చున్నారు

దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాలను పాఠశాల భవనాలలోనే ఏర్పాటు శాసనసభ నియోజకవర్గాలలో మాత్రం పట్టణాలలో పోలింగ్ కేంద్రాలు వెలుపల "అన్నితిని మూసివేయడంవల్లఅసౌకర్యం కలిగించినందుకు చింతిస్తున్నాము" అనే బోర్డును ద్వారంవద్ద పెట్టారు

* * *

సార్వత్రిక సమ్మె

పంటనగరాలలో అనేక దుకాణాలు, హోటళ్ళు, వాణిజ్య సంస్థలను మూసివేశారు పోలింగ్ రోజున నగరంలో బంద్ జరిగిందనుకొనేరు: అలాంటి దేమీ కాదు అంతా తమతమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు పోలింగ్‌లో పాలొనే సౌకర్యం కల్పించే నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులను పురస్కరించుకొని దుకాణాలను వ్యాపార సంస్థలను మూసివేశారు

* * *

సికిందరాబాద్ నియోజకవర్గం నుండి 16 మంది అభ్యర్థులు, హైదరాబాద్‌నియోజక వర్గంలో ఎనిమిది మంది అభ్యర్థులు పోటి చేస్తున్నా పెక్కు పోలింగ్ కేంద్రాల వద్ద ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు ఏజెంట్లు మాత్రమే కనిపించారు

* * *

పోలీసులతో వాగ్వాదం

పంట నగరాలలో పోలింగ్ ఎలాంటిదగా సాగినది అనాంక్షనియ సంఘటన లేమీ లేవు ఐతే ఎవరో ఎలాకోళానికై ఫలానా పోలింగ్ కేంద్రం వద్దకు అక్రమంగా రావాలని పోలీసులకు టెలిఫోన్‌లో చెప్పడం, హుటాహుటిగా అక్కడకు చేరిన పోలీసులతో "ఇక్కడేమీ జరిగిన లేదే: అంతా ప్రశాంతంగా సాగిపోతున్నదని" పోలింగ్ అధికారులు జవాబు చెప్పడం జరిగాయి.

పోలింగ్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చక్కని బందోబస్తు ఏర్పాటు చేశారు పెక్కు టాక్సిల పోలీసు సంచార బృందాల కదలికలు మారినవి పోలింగ్ ప్రారంభమైనదిమొదల

(మిగతా 2వ పేజీలో)

ఐక్యసంఘటనకే పార్టి మెజారిటీ రాగలదని నిజలింగప్ప విశ్వాసం

న్యూఢిల్లి మార్చి 6 (యు ఎస్ ఐ)

అధికార కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటి వస్తుందన్న శ్రీ జగజీవన్‌రామ్ అభిప్రాయం సరికాదని 300 సీటులు లభించడమటుంచి పూర్తి మెజారిటి కూడా రాదని ప్రతిపక్షాలు ఐక్యసంఘటనకు మెజారిటి రావడం తథ్యమని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప సోషిక్కర అన్నారు.

ఎన్నికల ఫలితాల నిమిత్తం తాను తమ పార్టి కార్యవర్గాన్ని ఈనెల 18న ఏర్పాటు చేస్తున్నానని కూడా అయన తెలిపారు

ఐక్య సంఘటన వాయికలు కూడా అదే రోజు లేక మరునటి రోజు సమావేశమైనవి కలఫలితాలనుసమీక్షించగలిగిన అయన అన్నారు

ఐక్యసంఘటనకు మెజారిటి వస్తే ఎవరు ప్రధాని అవుతారను ప్రశ్నించగా అందరికి ఆమోద యోగ్యమైన వ్యక్తిని ఎన్నుకోవడం ఏమంత కష్టంకాదని అయిన అన్నారు

పశ్చిమ బెంగాల్‌లో అరాజకత్వాన్ని అణచి వేయడం ఐక్యసంఘటన ప్రభుత్వం తీసుకునే ప్రథమ కార్యక్రమ మని అయిన అన్నారు.

రాజకీయ హత్యలను అరికట్టడానికి ప్రధాని ఏమీ చేయకుండా పొంతన మాటలతో హామీ ఇవ్వడంతో తృప్తిపడుతున్నారని ఆమె రాజీనామా ఇవ్వడానికి పశ్చిమ బెంగాల్ దుస్థితి కారణం కాలేద

పంచాంగం

ఆదివారం— మార్చి 7

స్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుక్ల ఏకాదశీ రాత్రి గం. 10-24 ని॥ల వరకు. తదుపరి ద్వాదశీ పునర్వసు సాయంత్రం గం 7-04 ని॥ల వరకు. తత్పశ్చాత్ పుష్యమి పర్యంతం సూర్యోదయ పూర్వం గం. 6-0ఉ ని॥ల నుండి ఉదయం గం 7-46 ని॥ల వరకు మరల రాత్రి గం. 8-56 ని॥ల నుండి 5-41 ని॥ల వరకు

దిన మంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము క్షౌరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకృత్యలేషణకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహనివాసయందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకృత్యలేషణకూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- పండి బంగారములు స్థాకులు. షేర్లు ధర హెచ్చును కూరలకూ, కూరగాయలకూ ప్రతి. జనవనార. యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం, 7 మార్చి 1971

రాష్ట్రంలో ఎన్నికలు: ఒక పరిశీలన

కృష్ణా జిల్లాలోని ఒక గ్రామం ప్రజలు మొన్న శుక్రవారంనాడు విచిత్రమైన "నమ్మె" చేశారు;- అనాడు మన రాష్ట్రంలో అర్థాంతర-ఎన్నికలకు పోలింగ్ జరిగింది;- తక్కిన చోట్ల వలెనే సదరు గ్రామంలో కూడా వయోజనులు వోట్లు వెయ్యడానికి "పోలింగ్ బూత్"లు వగైరా సౌకర్యాలను సర్కారువారు యథావిధిగా ఏర్పాటు చేశారు

ఒక్క వోటరైనా ముందుకురాలేదు;- తమ హక్కును వినియోగించకుండా "పోలింగ్" కార్యక్రమానికి దూరంగాఉన్నారు;- "నమ్మె" అనేమాట వర్తించదుగాని, రకరకాల సమ్మెలలో అదొకరకం అంటే కాదనడానికి వీలులేదు.

గ్రామప్రజలు అలిగి కూర్చున్నారు;- వోటింగ్‌లో పాల్గొనకుండా నిరసన ప్రకటించారు;- దేనికి ?- కారణమేమిటి ?

తమ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం కావాలని ప్రభుత్వాన్ని చిరకాలంనుండి వేడుకుంటున్నారట;- ప్రభుత్వం సరేనంది;- అడుగడుగునా హామీలతో కాలక్షేపం చేసిందిగాని, క్రియామాత్రంశూన్యం;- ప్రజల కోర్కె చిన్నది;- బస్సు నేటివరకూ తీరలేదు

విసిగి వేసారిన ప్రజలువోటింగ్‌లో పాల్గొనడానికి నిరాకరించారు;- అంతే సంగతి.

* * * * * *

జరుగుతున్నవి "చరిత్రాత్మకమైన" ఎన్నికలని ఆ గ్రామం ప్రజలకు తెలియదా ? విధిగా తెలిసిఉండాలి;- అభ్యుదయ వాదులకూ, ప్రగతి శత్రువులకూమధ్య భీషణ సంగ్రామం సాగుతున్నదని వాళ్ళకు బోధపడలేదా ?- ప్రతికలు చెప్పాయి;- చెవిలో జోరీగవలె ఆకాశవాణి అనునిత్యము;- ప్రతిఘటియా గింగురుమంటునేఉంది;- నాయకులు ఘోషిస్తున్నారు;- అంచేత, తెలియక పోవడమనే ప్రశ్నలేదు.

సామ్యవాద సరళి సమాజాన్ని నిర్మించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు చేస్తున్న ప్రయత్నాలను ఆ గ్రామం ప్రజలు విధిగా ఆమోదించి. సమర్థిస్తారు;- అంతవరకూ సందేహం లేదు.

బ్యాంకుల జాతీయకరణ మహోన్నత విప్లవచర్య;- రాజభవనాలరద్దు సమస్య మొత్తం జాతిసౌభాగ్యానికి సంబంధించినది;- దాన్ని తలుచుకుని ఆ గ్రామం ప్రజలు ఆనందించాలిగాని కేవలం తమ గ్రామం, దానికి విద్యుచ్ఛక్తి సరఫరా. తీసుకుని వరమనుకుంటే చితముగా ప్రవర్తిస్తే వాళ్ళకే నష్టం;- వాళ్ళ వోట్లు లేకపోయినా. ఆ నియోజకవర్గంలోని ఎన్నిక ఫలితాలు తారుమారు కావు;- ఇంతాచేసి ఒక్క గ్రామం;- వారి మొండి వైఖరిని ఖాతరు చేసే వారెవరు ?

అంతేకాక, నేటి ఎన్నికలకూ, స్థానిక సమస్యలకూ ఎంత మాత్రం సంబంధంలేదని ప్రధాని శ్రీమతి గాంధీగారు పందిసార్లు స్పష్టం చేశారు:- అభ్యుదయవాదాన్ని గెలవించాలన్నారు:- కొత్త పక్కీ సామ్యవాద సమాజాన్ని నిర్మిస్తామంటున్నారు

అక్కడే చిక్కువచ్చింది - "మాకు విద్యుచ్ఛక్తి" సరఫరా చెయ్యకపోతే యింక అభ్యుదయవాదం ఎక్కడుంది ?- అంటున్నారు కడపజిల్లాలోని ఆ గ్రామం ప్రజలు:- జరుగుతున్న చరిత్రాత్మకమైన ఎన్నికలలో తాముకూడా యథాశక్తి చరిత్రాత్మకముగా ప్రవర్తించడానికి నిశ్చయించారు

ఎవరగొడవవారిది;- మొన్న మనరాష్ట్రంలో జరిగిన ఎన్నికల "పోలింగ్" సగటున 60 శాతం మించలేదు;- రాజధాని నగరంలో అసగా నగరద్వయంలో-ఎంత ఉదారముగా అంచనా వేసినా, పోలింగ్ 40 శాతం దాటకపోవడం చాలా విచిత్రం;- సర్వత్రా ఒకానొక అలసభావం కనపడ్డాడు:- ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని గాఢముగా వాంఛించేవారు జంట నగరాలలో అత్యధిక సంఖ్యలోఉన్నారు. అందరకూ తెలిసినయథార్థమదే;- కనీసం వారైనా తండోపతండాలుగావచ్చి వోటు చెయ్యవలసిందిగదా ?- అంతోయింతో అన్ని పార్టీల అభిమానులూ ఉన్నారు;- కాని. ఎవరూ ఉత్సాహంగా ముందుకురాలేదు:- వస్తే. పోలింగ్ శాతం 60/70 దాటేది

మొన్నటి ఎన్నికలనం అంటే. శోభాన్వితంగా కళకళలాడవలసిన జంటనగరాల వీధులు ఇంచుమించు నిర్మానుష్యంగా గోచరించాయి;- పోలీసు బందోబస్త్ ఏర్పాట్లు నిరిష్టంగా ఉన్నాయి;- ఆయా పార్టీలవారు ప్రశాంతంగా వ్యవహరించారు.

ప్రశాంత వాతావరణాన్ని అద్భుతంగా కాపాడినవారెవరు?- పోలీసులా ?- ప్రభుత్వమా ?- రాజకీయపార్టీలవారా ?- ప్రజలా?. 88 శాతంమించి వోటర్లు పాల్గొనలేదు;- అంటే ప్రశాంత వాతావరణాన్ని నిండుగా రక్షించినవారు వోటుచెయ్యని ప్రజలు:-

కలకత్తాలోని బ్రైట్ బ్రైట్ కంపెనీ ప్రభుత్వ స్వాధీనం

నుబ్బరామన్ అధ్యక్షుడుగా మానేజింగ్ బోర్డు నియామకం

న్యూఢిల్లీ, మార్చి 6 (యు ఎన్ ఐ ప్రత్యేక ప్రతినిధి)

కలకత్తాలోని బ్రైట్ బ్రైట్ అండ్ కంపెనీని పారిశ్రామికాభివృద్ధి నిబంధనల చట్టం 18వ సెక్షన్ కింద కేంద్ర ప్రభుత్వం స్వాధీనంచేసుకున్నట్టు నేడు ప్రకటించారు

ఈ సంస్థను 6 సంవత్సరాలపాటు ప్రభుత్వ యాజమాన్యంలో నడిపేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ సంస్థకు నష్టాలు గల బోర్డును ఏర్పాటు చేయటంకూడా ఈ ప్రకటనతో బాటే జరిగింది

ఈ సంస్థ పాలనా వ్యవహారాలను గురించి ప్రభుత్వం జరిపిన దర్యాప్తులో ఈ సంస్థ యాజమాన్యం వలా లేదనుకుంటే తీవ్రంగా వ్యవహరిస్తున్నట్టు నిర్ధారణ అయిందని అందువలనే ఆ సంస్థను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించుకుందనీ నేడు ఈ సందర్భంగా వెలువడిన ప్రకటన తెలియజేసింది

ఈ సంస్థ నిర్వహణకై ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్డు అధ్యక్షులుగా పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఆర్. వి సుబ్బరామన్ వ్యవహరిస్తారు ఉత్పత్తులశాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్ ధర్, ఆర్థికశాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్ ఎన్ దత్తా బోర్డులోని ఇతర సభ్యులు భారతీయుడు ఈ సంస్థకు మానేజింగ్ డైరెక్టర్‌గా నియామకం కావటం ఇదే ప్రథమం శ్రీ ఎమ్ ధర్‌ను ఈ సంస్థకు మ్యానేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది

యూరియా ఎరువు ధరతగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 6

యూరియా ఎరువు ధరను హెక్టరుకు రూ. 20 రూపాయల చొప్పున 1971 మార్చి 4వతేదీ నుండి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

రసాయనిక ఎరువులను సమీకరించి వ్యవసాయదారులకు సరఫరా చేసే విధానాన్ని నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ అంతరాయ నివేదికలో యూరియా ధరలు తగ్గడంతో దేశంలో బోకుగా కాక విరివిగా అమ్మే యూరియా ధర తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ధరలు దేశంలో ఉత్పత్తి అయిన యూరియా ఎరువుకు కూడా వర్తిస్తాయి

విజయనగర్ కాలనీలో ఉచిత హిందీ శిక్షణ తరగతులు

హైదరాబాద్, మార్చి 6

విజయనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర హిందీ మహావిద్యాలయంలో ఉచిత భారత హిందీ ప్రచారసభవారి ప్రాథమిక నుండి రాష్ట్ర భాషాప్రవీణ పరీక్షలు గల పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

రాబోవు అగస్టులోజరిగే పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు పారంభిస్తారనీ తగినంత మంది విద్యార్థులు ఉన్న ఎడల "సాహిత్యరత్న" పరీక్షకు కూడా తరగతులు నిర్వహిస్తారనీ వివరములు విద్యాలయంలో తెలుసు కోవచ్చుననీ, కార్యదర్శి శ్రీ చదాల సరసింహమూర్తి పత్రికాప్రకటనలో తెలియజేశారు.

25న పాక్ అసెంబ్లీ సమావేశాల ఏర్పాటు

తూర్పు పాకిస్తాన్ ప్రజల ఉద్యమందృష్ట్యా యాహ్యాఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 (యు ఎన్ ఐ)

జాతీయ అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయాలనే తమ కోర్కెను సాధించుకోవడానికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు బహ్మాండమైన ఉద్యమం జరపడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ చివరకు తన సమ్మతి ప్రకటించవలసి వచ్చినది

ఈనెల 25వ తేదీన అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించినప్పటికీ, ఎక్కడ ఏర్పాటు చేసేది మాత్రం తెలుపలేదు

సరిగా మార్చి 25వ తేదీనే అయూబ్ ఖాన్ పదవినుండి తప్పుకున్నారు

నూతన రాజ్యాంగ రచనకు అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసినప్పటికీ, దేశ సమైక్యత పరిరక్షణకు తమ అధిపత్యానికల సైన్యం సకల చర్యలు గైకొంటుందని యాహ్యాఖాన్ తెలిపారు.

రక్షణ విదేశాంగవ్యవహారాలు మినహాయించి మిగతా అన్ని రంగాలలో సూ రాష్ట్రాలకే సంపూర్ణాధికారాలు లభించేవిధంగా రాజ్యాంగాన్ని రూపొందించాలని తూర్పు పాకిస్తాన్‌కు చెందిన అవామీలీగ్ పక్షంవల్లగా వచ్చిన పాకిస్తాన్‌కు చెందిన భుట్టోపార్టీ వ్యతిరేకించడాన్ని ఆసరాగా తీసుకుని ఈనెల 15వ తేదీనే ఢాకాలో ఆరంభం కావలసిన ఆ సమావేశాలను యాహ్యాఖాన్ వాయిదా వేసారు

సైనిక చలాలను యాహ్యాఖాన్ తరలిస్తున్నట్ల అవామీలీగ్ వర్గాలవారు చెప్పారు

తూర్పుపాకిస్తాన్‌లో అనేక చోట్ల ప్రజలపై సైనికులు హత్యాకాండ సాగిస్తున్నారనీ వేలాదిమందిమృతి చెందినట్టు అవామీలీగ్ నాయకులు చెప్పారు

సైనిక బలాలను యాహ్యాఖాన్ తరలిస్తున్నట్ల అవామీలీగ్ వర్గాలవారు చెప్పారు

తూర్పుపాకిస్తాన్‌లో అనేక చోట్ల ప్రజలపై సైనికులు హత్యాకాండ సాగిస్తున్నారనీ వేలాదిమందిమృతి చెందినట్టు అవామీలీగ్ నాయకులు చెప్పారు

బొంబాయిలో అధికార కాంగ్రెస్, శివసేన కార్యకర్తల మధ్య కొట్లాట

బొంబాయి మార్చి 6 (పిటిఐ)

కేంద్ర బొంబాయిలోని వడాలా ప్రాంతంలోని శివసేన కార్యకర్తలకూ అధికార కాంగ్రెస్ కార్యకర్తలకూ మధ్య నేడు కొట్లాటలు జరిగాయి

ఇద్దరు ముగ్గురు మధ్య చెలరేగిన వాగ్వివాదం పెద్దదిగదాకు కొట్లాటలకు కారణమైంది.

ఇరువర్గాలవారు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వటం పారంభించినందువల్ల దుకాణాలు మూసివేశారు

ఇరువర్గాల ఎన్నికల కార్యాలయాలపైనా దాడులు జరిగాయి కర్రీటు బల్లలు విరిగిపోయినాయి

కొంతసేపటి తర్వాత పోలీసులు అక్కడకు వచ్చారు. ఎవరికీగాయాలు తగలలేదుగానీ అరెస్టులు జరగలేదుగాని తెలియరాలేదు

మల్లెబోయినపల్లి పంచాయతీలో లంబాడీ కాలనీ

ఉర్కుర్తి, మార్చి 4

ఉర్కుర్తి బ్లాక్‌లోని మల్లెబోయినపల్లి పంచాయతీ పాంతంలో 72 పాట్లుగల లంబాడీ కాలని ఏర్పాటుకై రాష్ట్రగిరిజన సంక్షేమశాఖ మంజూరు చేసింది

ఈ కాలని మంజూరు చేయడం వల్ల అక్కడకక్కడ దూర పాంతంలోఉంటున్న లంబాడీ లందరూ ఒకచోట ఇళ్లుకట్టుకుని కలసి కట్టుగా ఒకే కాలనీలో ఉండడానికై వీలుకలుగుతుంది రామరాసు ఈ పాంతం ఒక గ్రామంగా రూపొంది మంచి నీరు పాఠశాలలు మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోడానికి వీలుకుదుంది ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి 600 రూపాయల వంతున సబ్సిడీగా 15 మందికి మంజూరు చేసారు మొత్తం 72 మందికి ఇళ్ల స్థలం కేటాయింపుతో పాటు గృహ నిర్మాణానికై ఒక్కొక్కరికి 100 రూపాయల వంతున అందజేసారు

కాలనీస్థలానికి ఇటీవల ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రులు శ్రీ కల్యాణి రామచంద్రరావు, శ్రీ ఇబ్రాహీం అలీ అన్సారీ, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె రెడ్డి వర్యులు సమక్షంలో తెలంగాణా పాంతంలోని లంబాడీలను ఆంధ్రపాంతంలోనిగిరిజనులుగా గుర్తించడం జరిగిందనీ అదేవిధంగా కేంద్రప్రభుత్వం కూడా తెలంగాణా ప్రాంతంలోని లంబాడీలను గిరిజనులుగా గుర్తించడానికై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా జిల్లా బంజారా సంఘంఅధ్యక్షుడు శ్రీ షేఖ్‌బాబ్ జిల్లా కలెక్టర్ శ్రీ అనిరుద్ధ్ నయ్యీడికు విజ్ఞప్తి చేసారు

వ్యవసాయాభివృద్ధి చేసుకోడానికిగాను 7 మంది లంబాడీలకు ఎద్దులనుమంజూరు చేసారు

కర్నూలులో వెంకటరమణ హౌసింగ్ సొసైటీ కాలనీకి 36 లక్షల రుణంమంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 6

గత ఆదివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె విజయ భాస్కర రెడ్డి అక్కడ శ్రీ వెంకటరమణ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ కాలనీకి శంకుస్థాపన చేసారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి, కర్నూలు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కూసపాటి నాగిరెడ్డి అధ్యక్షతవహించారు

సొసైటి అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అతిథులకు స్వాగతంచెప్పారు.

కాలనీ కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ ఈ కాలనీలో ప్రస్తుతం 28 ఎకరాల స్థలంలో 220 ఇండ్లునిర్మిస్తారనీ ఇందుకు గాను హైదరాబాద్ హౌసింగ్ ఫెడరేషన్ 36 లక్షల రూపాయల రుణం మంజూరు చేసిందనీ తెలియచేసారు. ఈ కాలనీకి నీటి వసతి. మురుగు కాలువల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు వ్యయం చేస్తున్నట్లు ఆయన వివరించారు.

సొసైటి ఉపాధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి వందన సమర్పణ చేసారు.

బేగుసరాయ్‌లో పోలీసు కాల్పుల్లో ఒకవ్యక్తి మరణం

పాట్నా, మార్చి 6 (యు ఎన్ ఐ)

మాంఘీర్ జిల్లాలోని బేగుసరాయ్ పట్టణంలో కొత్తారియా మొహల్లాలో హేలాన్ పై పాయుధులైన ప్రజాసమూహం దాడి జరపగా వారిని చెదరగొట్టడాన్ని పోలీసులు మూడుసార్లు జరిపిన తుపాకి కాల్పులలో ఒకరు మరణించారనీ మరొకవ్యక్తి గాయపడ్డారనీ అధికార వరాలు తెలియజేశాయి

అక్కడి పరిస్థితిని అదుపులోనికి తేవటానికై పెద్దిన పోలీసులబలం పెనవేసే ఆ పట్టణముహం కాల్పులు జరిపారనీ దీనిలో ఒక పోలీసుకు గాయాలు తగిలాయనీ కూడా వారలు తెలియజేశాయి

ఈ పట్టా నమూహానికి ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తలు నాయకత్వం వహించారనీ బీహార్ పోలీసుశాఖ మంత్రి శ్రీరామానందతివారీ చెప్పారు హరిజనులు ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఓటువేయ నిరాకరించినందువల్ల ఈ హింసాకాండ జరిగిందని ఆయన ఆరోపించారు

పరిస్థితులు ఇప్పుడు అదుపులోనికి వచ్చినట్లు తెలియ వచ్చింది.

ప్రతిపక్ష కాంగ్రెస్ మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుల ముఖ్య పోటీదారులుగా ఉన్న ఈ బేగుసరాయ్ నియోజకవర్గంలో నిన్న పోలింగ్ జరిగింది

ఒకబూత్ వద్ద హింసా దౌర్జన్యం కారణంగా పోలింగ్ నిలిపి వేయటం వల్ల మరల అక్కడ పోలింగ్‌ఉంపే ఏర్పాట్లు చేస్తున్నారు

రేపు చిక్కడపల్లిలో మహాలక్ష్మి ప్రతిష్ఠాపన

హైదరాబాద్ మార్చి 6

శ్రీమన్నారాయణ సంస్థానం అధ్వర్యంలో మాతృశ్రీ రుక్మిణీదేవి వర్యవేక్షణలో చిక్కడపల్లిలోని సేట్ బ్యాంక్ కాలనీలో ఇటీవల కొదకుంటు మార్పిన జరిగిన స్థలంలో ఈ నెల 8వ తేదీన సోమవారం నాడు ఉదయం 7-30గంటలకు శ్రీమహాలక్ష్మి ప్రతిష్ఠ జరుగుతుంది మధ్యాహ్నం పూర్ణాహుతి సాయంత్రం మహాలక్ష్మి కల్యాణం జరుగుతాయని భక్తులందరు ఈ మహాకార్యంలో పాల్గొనవచ్చునని సంస్థాన ప్రతిష్ఠాపకులు శ్రీ కృష్ణదాస్‌జీ పత్రికాప్రకటనలో తెలియజేశారు.

మొరాదాబాద్‌లో ఇరుపార్టీల మధ్య ఘర్షణలో ఇద్దరిమృతి

మొరాదాబాద్, మార్చి 6 (పిటిఐ)

నిన్న మొరాదాబాద్‌లో రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య కొట్లాటలు చెలరేగిన కారణంగా నేటి ఉదయం నుండి రేపు ఉదయం 5 గంటలవరకు మొత్తం 24 గంటలసేపు కర్ఫ్యూ విధించారు

ఈ కొట్లాటలో ఇద్దరు మరణించారనీ, 20 మందికి గాయాలు తగిలాయనీ. ఒక మహాబాటర్ నిజమైన పిటరా కాదా అనే విషయంపై ఈకొట్లాట చెలరేగిందనీ జిలా మేజిస్ట్రేటు శ్రీ వి కె. నస్సేనా చెప్పారు

గతరాత్రి వేరే సంఘటనలు ఏమీ లేకపోయినప్పటికీ పరిస్థితులను అదుపులోనికి తెచ్చేందుకై కర్ఫ్యూ విధించవలసివచ్చిందని పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి ఎన్ ఆర్య అన్నారు

ఎట్టజంలో కొట్లాటలు చెలరే అవగాశాలు ఉన్నచోట్ల పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశామని కూడాఆయనచెప్పారు

నేడు దర్యాంగంలో గృహదహనాలు లూటీలు జరిగిన కారణంగా దానికి సంబంధించిన వారిని 21మందిని పోలీసులు అరెస్టు చేశారు పరిస్థితులను పోలీసులు అదుపులోకి తెచ్చేందుకై తగ్గిన్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో ఇంకా ఉద్రిక్తవాతావరణం తగ్గలేదని అధికార వర్గాలు తెలియజేశాయి

వరంగల్ లోకసభ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్

(ఆంధ్రభూమి విలేకరి)

నర్సింపేట మార్చి 6

వరంగల్ లోకసభ నియోజకవర్గంలోని నర్సింపేట ప్రాంతంలో నక్సలైట్ల వలావం ఉన్నప్పటికీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది

మార్క్సిస్టుపార్టీ పలుకుబడి ఉన్న గ్రామాలలో వర్తమిస్తూ పోలింగ్‌లో పాల్గొనరాదని వోటరుకు పార్టీకార్యకర్తలు పజ్ఞప్తి చేసారు

మార్క్సిస్టుపార్టీ పలుకుబడిగల తిమ్మంపేటగ్రామంలో మొత్తం 1285మంది వోటర్లుఉన్నప్పటికి ముగ్గురుమాత్రమేవోటు చేశారు మందపెల్లి గ్రామంలో 16 వందల మంది ఉన్నప్పటికి 82 మంది మాత్రమే వోటు చేశారు

గత జనరల్ ఎన్నికలలో మార్క్సిస్టు పార్టికి 17 వేల వోట్లువచ్చాయి మార్క్సిస్టు పలుకుబడిగల గ్రామాలలో పోలింగ్‌లో పాల్గొనరాదని నిర్ణయం తీసుకున్నారు.

అర్ధాంతర ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

పూర్తయ్యే వరకూ పోలీసు సంఘాలవారి బృందాలు 87 మోటారు శకటాలలో నిర్విరామంగా తిరుగుతున్నాయి నగర పోలీసు కమిషనరు శ్రీ అబ్దుస్సలామ్‌ఖాన్ ప్రత్యక్ష పర్యవేక్షణ బాధ్యతలేవట్టి నగరంలో వివిధ ప్రాంతాలను పెక్కు వర్యాయాలు సందర్శించారు

అలియాబాద్‌లో 48శాతం పోలింగ్

హైదరాబాద్ పాతబస్తీలోని బొటర్ అలియాబాద్ పోలింగ్ కేంద్రంలో సుమారు 98మంది వోటు చేశారు ఆ పోలింగ్ కేంద్రం హైదరాబాద్ నియోజకవర్గంలోనిది

ఆ పోలింగ్ కేంద్రంలో వోటర్ల సంఖ్య 979కాగా 964మంది పోలింగ్ కేంద్రానికి వచ్చి వోటు చేశారని రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు

దీనికి భిన్నంగా పాతబస్తీలోనే మరో ప్రాంతంలో అతి తక్కువ పోలింగ్ జరిగింది మలక్‌పేటలోని మహిళల పోలింగ్ కేంద్రంలో18శాతం మాత్రమే వోట్లు పోలైనాయి.

ఉభయ కమ్యూనిస్టుపార్టీ అభిమానుల ఘర్షణ

విజయవాడకు 18 కి॥ మీ॥ల దూరంలోని మంగళగిరిలో మితవాద కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభిమానుల మధ్య కొట్లాటజరిగింది కమ్యూనిస్టు కార్యకర్త ఒకరుగాయపడ్డారు

ఈసంఘటన సందర్భంగా మార్క్సిస్టు పార్టీ కార్యకర్త ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు

బ్యాలట్ పెట్టెలచేంపేతకు ప్రత్యేక ఏర్పాటు

గుంటూరు జిలాలోకొన్ని పాంతాలలో భారీవర్షాలవల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది అట్టి పాంతాలలోని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలట్ పెట్టెలను గుంటూరుకు తీసుకురావడానికై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా లాంచీలు పడవలు ఎడ్లబండ్లు మోతకూలీలు మొదలైన ఏర్పాటు చేశారు.

"సజీవచిహ్నాలు"

నెల్లూరులో పెక్కు పోలింగ్ కేంద్రాలకు అనతదూరంలో రెండు పార్టీల ఎన్నికల చిహ్నాలను సజీవరూపంలో ప్రదర్శించారు.

ముచ్చటగా అలంకరించిన అవు-దూడ జతలను పోలింగ్ కేంద్రాలకు కొద్ది దూరంలో కట్టివేసి ఉంచారు అవుదూడ చిహ్నం అధికారకాంగ్రెస్ పార్టీది.

భారతీయ జనసంఘం చిహ్నమైన జ్యోతిని వెలుగుతున్న వృత్తిగల దీపపమిదలను పోలింగ్ కేంద్రాలకు కొద్ది దూరంలో ఉంచారు

వోటర్ల జాబితాలో పేర్లగల్లంతు

తిరువతి నియోజకవర్గంలో అనేకమంది వోటరు తాము ఏపోలింగ్ కేంద్రానికి వెళ్ళాలో తెలియడంలేదని పేర్కొన్నారు తమపేర్లను ఏపోలింగ్ కేంద్రంలో చేర్చివున్నాయో చెప్పేవారు కూడా లేరనీ, అంతా అయోమయంగా ఉందని వోటర్లు అన్నారు

వోటర్ల జాబితానుండి తమపేరు తొలగించారని మరి కొందరు పేర్కొనడంజరిగింది.

వ్యవసాయాశాఖలో డివ్యూటీ డైరెక్టర్ పదవినుండి రిటైరైన ఒకవోటరు నాలుగు పోలింగ్ కేంద్రాలకు తిరిగినా తన పేరు ఎక్కడా వోటర్లజాబితాలో లేదనిచెప్పారు

పోలింగ్ ఆఫీసరే ఎన్నికల ప్రచారం చేసిన సంఘటన

అనంతపురంజిల్లా గుత్తిపట్టణంలో ఒక పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ఆఫీసరుగా వున్న మహిళ దరఖాస్తునికి వోటు చెయ్యవలసినదిగా వోటర్లకు చేసినట్టు చెబుతున్న విజ్ఞప్తి పలికగా అభ్యర్థుల ఏజెంట్లు అభ్యంతరం చెప్పడంతో కొంత సంచలనం జరిగింది

పోలింగ్ కేంద్రంలో పోజరుగా ఉన్న పోలీసుఅధికారులు పోలింగ్ ఆఫీసరుపై వచ్చిన ఆరోపణను ఖండించారు

ఈ సంచలనంవల్ల పోలింగ్‌కు 15 నిమిషాలపాటు అంతరాయం ఏర్పడింది.

పరిస్థితిని పోలీసులు అదుపులోకి తెచ్చారు

కోటియాగూపు గ్రామాలలో రెండు రాష్ట్రాలపోలింగ్ కేంద్రాలు

ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా సరిహద్దులలోని కోటియాగూపు గ్రామాలలో నివసిస్తున్న సుమారు మూడు వందల మంది వోటర్లు ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం నియోజకవర్గానికి కానీ లేదా అటు ఒరిస్సాలోని కొరాపుట్టు పార్లమెంటరీ నియోజకవర్గంలో పాటు నందాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి వోటు చెయ్యడానికి స్వేచ్ఛ కల్పించారు

ఇరు రాష్ట్రాల మధ్య వివాదంలో ఉన్న 21 కోటియా గ్రూపు గ్రామాలలో గతంలో వలె ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల తరపున వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు

వోటర్ల జాబితాలో తప్పులపై పోలింగ్ అధికారుల ఫిర్యాదు

పంజాబ్‌లో పాటియాలా వర్షంలోని వోటర్ల జాబితాలలో అనేక పొరపాటు ఉన్నాయని సాక్షాత్తు పిసైడింగ్ ఆఫీసర్లు ఫిర్యాదు చేశారు

పురుషులను స్త్రీలుగాను, స్త్రీలను పురుషులుగాను వోటర్ల జాబితాలో ముద్రించి ఉన్నారనీ వోటరు వయస్సు, తండ్రి పేరు విషయంలో కూడా పెక్కు తప్పులు ఉన్నాయని అధికారులు చెప్పారు

మెజారిటీ లభిస్తుందని కరుణానిధి ఆశాభావం

మద్రాసు, మార్చి 6 (యు ఎన్ ఐ.)

తమిళనాడు రాష్ట్రంలో గత కొన్ని రోజులలోగా వివిధ ప్రాంతాలలోచెలరేగిన హింసాత్మక దర్యాలను అణచివేయడానికై సత్వర చర్యలు తీసుకోవాలని అర్థాంతర ఎన్నికల పరిస్థితిపై చర్చించే నిమిత్తం నేడు సమావేశమైన మంత్రివర్గం నిశ్చయించింది

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చర్చల్ని వ్యతిరేకిస్తూ వ్యవహరిస్తున్న వారిపై పక్షపాత రహితంగా గట్టి చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఆదేశాలు అందజేశామని చెప్పారు.

నగరంలో పోలీసు కమిషనర్, జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు వెంటనే అఖిలపార్టీల నాయకుల సమావేశాలను ఏర్పాటు చేసి వీధుల లౌడ్‌స్పీకర్ సమయంలో ప్రశాంత వాతావరణం ఏర్పడేటు తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్టు కూడా ఆయన చెప్పడంజరిగింది

సభలు ఊరేగింపులు అభ్యర్థుల విజయాల వేడుకలు నిషేధించటం జరుగుతుందని కూడా శ్రీ కరుణానిధి చెప్పారు.

వీధుల లౌడ్‌స్పీకర్ కేంద్రాల వద్దకు ఏ పార్టీల నాయకులూ రానీయకుండా చూడాలని మంత్రివర్గ సమావేశంలో నిశ్చయించారు

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక దర్యాలను గూర్చి విమర్శిస్తూ డి ఎమ్.కె ప్రతిపక్షంలోఉన్నందువల్ల ఈ హింసాకాండ జరిగిందనీ శ్రీ కరుణానిధి అన్నారు

ఎన్నికలలో తమ పార్టీ భవితవ్యాన్ని గూర్చి ప్రస్తావిస్తూ తమ అధ్యక్షుడు దయ సంఘటన అత్యధిక స్థానాలను గెలుచుకునగల్గుతుందనీ ఈనెల 1 4 తేదీలలో పోలింగ్ జరగనున్న 156 స్థానాలలో 120 స్థానాలు అభ్యుదయ ఫ్రంట్‌కు లభిస్తాయనీ శ్రీ కరుణానిధి అన్నారు

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోమ్ శాఖ కార్యదర్శి కూడా నేటి మంత్రివర్గ సమావేశానికి హాజరైనారు.

అభ్యర్థులకు పోలింగ్ ఏజ

ఆంధ్రభూమి వివిధవార్షికోపహారము

ఆదివారం 7-3-1971

పెంబర్తిలో తయారైన పోత విగ్రహాలు ఎడమవైపు చిత్రంలో మనోహరమైన సీతారామలక్ష్మణుల విగ్రహాలు, కుడివైపు చిత్రంలో పేపర్ వెయిట్‌కోసం నిర్మించిన సేనాపతి విగ్రహం

లోహ విగ్రహాల నిర్మాణ కళకు నిలయమైన పెంబర్తి

నాటి నుంచీ మనదేశం సకల కళలకు, చేతివనులకు పుట్టినిల్లు. మన శివనుల చరిత్ర అతి ప్రాచీనమైనది. చరిత్ర యుగయుగాలనుండి నేటి వరకు రాత్మకమైన చేతివనులు కొనసాగుతూన్నాయి. ఇప్పుడు తయారైన చేతి వనులలో మనిషి సంస్కృతి తొణికిసలాడుతుంది. అంతేకాదు భారత దేశంలోని వివిధ సంస్కృతుల సమైక్యతకు ఇచటి తయారైన చేతివనులు చిహ్నాలని చెప్పవచ్చు.

ఒకప్పుడు మన దేశంలో ఎంతో శిల్ప

విగ్రహాలను తీర్చి దిద్దుకున్న కళాకారుడు దక్షిణామూర్తి

సంపద వెలిసింది. కాలం తీసుకువచ్చిన మార్పులకు శిల్ప సంపద కూడా గురి అయింది. కాల ప్రవాహానికి ఎంతో శిల్ప సంపద బలియై పోగా ఇంకా ఎంతో శిల్ప సంపద అక్కడక్కడా వెలిసి నాటి ప్రాభవాన్ని ఇంకా చాటుతూనే ఉన్నది. అంతేకాదు నాటి శిల్ప సంపదతో పాటు కొన్ని శిల్పకళా కేంద్రాలు ఇంకా అక్కడక్కడ నిలిచి ఉన్నాయి ప్రాచీన శిల్పకళా ప్రాభవాన్ని నిలుపుతూ ఇంకా శిల్పులు అక్కడక్కడ ఉదాహరణగా నిలిచి ఉన్నారు ప్రాచీన శిల్పకళాకేంద్రాలకు ప్రతరూపంగా వెలసినవాటిలో పెంబర్తిని చెప్పుకోవచ్చు పెంబర్తి ఆంధ్ర ప్రదేశ్‌లోని వరంగల్ జిల్లా, జనగామ తాలూకాకు చెందిన గ్రామం. ఈ గ్రామం హైదరాబాద్ – విజయవాడ మార్గంలో హైదరాబాదుకు 80 కి. మీ. దూరంలోనూ వరంగల్‌కు 48 కిలోమీటర్ల దూరంలోనూ ఉన్నది ఇప్పుడు వివిధ లోహాలతో విగ్రహాలు తయారు చేసే

ఎ. పండరినాథ్

వారున్నారు. అంతేకాదు లోహపు రేకులతో వివిధ రీతులలో కళాత్మకమైన అలంకరణ వస్తువులెన్నో తయారవుతున్నాయి

ఓరుగల్లు పేరు ఎత్తగానే కాకతీయుల శిల్ప కళావిన్యాసం మనస్మృతి పథంలో మెదులుతుంది ఈ గ్రామం ఓరుగల్లు (వరంగల్)కు సమీపంలో ఉన్నందున ఇప్పుడు శిల్పకళ వెలిసిందనుట సమంజసమే ఇప్పటి శిల్పకళా విధానంలో కాకతీయరీతులు ప్రస్ఫుటించడం ఈ గ్రామం ఆనాటి శిల్పకళా కేంద్రాలలో ఒకటై ఉండుండినుటకు మరొక తార్కాణం ఒకప్పుడు ఈ గ్రామంలో శిల్పకారుల కుటుంబాలు సుమారు పండ్రెండు వైగా ఉండేవంటారు కాలం తీసుకు వచ్చిన మార్పునకు శిల్పకళా కేంద్రాలతోపాటు శిల్పుల కుటుంబాలు కూడా బలియై పోయాయి అనాడు శిల్పులూ కళాకారులకూ రాజుల ఆదరణ లభించినది కాని



విజయవాడలోని గాంధి స్తూపం నమూనా

కాల ప్రవాహంలో రాజులు, సామ్రాజ్యాలే కొట్టుకొని పోయాయి. మరి వీరి సంగతి ఎవరడిగినారు?

నేడు శిల్పులకూ, కళాకారులకూ ఆదరణ ఏదీ? అద్వితీయ కళా నైపుణ్యంగల కళాకారులు కూడా పొట్ట పోసుకోలేక జీవితంతో పోరాటం సలుపుతున్నారు. ఎందరో కళాకారులు నిస్పృహ చెంది పుట్టుకతో వచ్చిన తమ కళానైపుణ్యానికి తిలోదకాలర్పించి జీవికకై ఇతర పనులను చేపడుతున్నారు కాని ఇచటి కళాకారులు మాత్రం జన్మితో వచ్చిన కళను త్యజించకనిరంతర పరింపరగా వస్తున్న వృత్తినే కొనసాగిస్తున్నారు ఇందుకు వీరు ఎరితైనా అభినందనీయులు కొన్నికుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలసపోయి ఈ వృత్తినే కొనసాగిస్తున్నాయి, కొందరు రాజధాని నగరం హైదరాబాదులో ఉంటూ ఈ పనులనే చేయబడుతున్నారు

నేడిగట కొన్ని విగ్రహాలను తయారుచేసే కుటుంబాలు రెండు మూడు మాత్రమే ఉన్నాయి మిగతా కుటుంబాలవారు కాలాన్ని బట్టి తమ చేతులను ఇతరములైన పనుల్లో మలుచుకున్నారు. ఈ రెండు మూడు కుటుంబాలలో ప్రధానంగా చెప్పుకోవలసిన కళాకారుడు శ్రీ అయిలా దక్షిణా మూర్తిగారు ఈ కళాకారుడూ ఇతని కుటుంబీకులూ తరతరాల నుంచీ విగ్రహాలనిని కొనసాగిస్తున్నారు ఈ కళాకారుని చేయి తాకగానే కళా ఖండాలు జలుగు వెలుగులను సంతరించు కుంటున్నాయి ఈ కళా కారుని ఇంటిముందు నుండి పోయే ప్రతి ఒక్కరిని ఇతడు తయారు చేసిన కళాఖండాలు ఆహ్వానిస్తాయి ప్రతిక్కరినీ కొంతసేపు అలా నిలబడతాయి

సంవత్సరాలైనా విందని ఈ కళా కారుడు పై చదువు చదివే అవకాశం లేక ప్రాథమిక విద్యను ముగించుకొని పరంపరగా వస్తున్న తమ వృత్తిని చిన్ననాడే చేపట్టాడు. సుమారు పాతిక సంవత్సరాలకు పైబడి తన జీవితాన్ని శిల్పకళతో ముడిపెట్టాడు. శిల్పకళలో ఏ శిక్షణ లేకుండానే తన మెదస్సును ఉపయోగించి శిల్పకళలో ఎన్నో విధానాలను ప్రవేశపెట్టాడు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్నో దేవాలయాలకు గాక దేశంలోని ఎన్నో ప్రాంతాల దేవాలయాలకు వివిధ దేవతా విగ్రహాలను బహానాలను, అలంకరిస్తున్నాడు అంతే కాదు సమాజానికి వివిధ డిజైన్లలో ఎంతో అలంకరణ సామగ్రిని కూడా తయారు చేస్తున్నారు

ఈ మధ్య ఈ కళాకారుడు ఆంధ్రప్రదేశ్ హాండిక్రాఫ్ట్స్ బోర్డుతో సన్నిహిత సంబంధం పెట్టుకొని వారి సహకారంతో రకాలైన విగ్రహాలను, అలంకరణ సామగ్రిని వారికి అందిస్తున్నాడు ఇటీవలే గాంధీజీ శతజయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం వారి చేత విజయవాడలోని గాంధీ స్తూపాన్ని పోలిన స్తూపాలను 8 అంగుళాల ఎత్తు లోహంతో సుమారు వెయ్యి స్తూపాలను నిర్మింపజేసింది ఈ సందర్భంలో ఈ కళాకారుడు స్వయంగా విజయవాడకు వెళ్ళి గాంధీ స్తూపాన్ని బాగా పరిశీలించి 8 అంగుళాల ఎత్తుతో ఎంతో ఎత్తుతో అద్భుతంగా నిర్మించాడు.

ఇప్పుడిప్పుడే మన రాష్ట్రంలో తయారైన కళాఖండాలు విదేశస్తులను కూడా విరివిగా ఆకర్షిస్తున్నాయి ప్రభుత్వం ఈ కళను బాగా అభివృద్ధి చేసి విదేశాలకు ఎగుమతిచేస్తే మన దేశానికి కొంత విదేశీ మారకం పెరగవచ్చును. అందుకని ప్రభుత్వం ఇప్పటి ఒక శిల్పకళా కేంద్రాన్ని ప్రారంభించి అభివృద్ధిగల వారికి ఈ కళలో శిక్షణనిచ్చి మన పాచీన శిల్పకళ అంతరించి పోకుండా చూడాలి.

ఇచట పిగ్రహాలే కాక వంటింట్లో ఉపయోగ పడే పాత్రలు మొదలు సాగదీసిన లోహపు రేకులతో వివి అలంకరణ వస్తువులను తయారు చెయ్యడం ఇచటి కళాకారుల మరొక ప్రత్యేకత ఇచట తయారైన షీట్ మెటల్ మెటల్ వస్తువులు ఇప్పుడు ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా వంటి విదేశాలలో విరివిగా అమ్ముడు పోతున్నాయి.

పొగదీసిన ఇత్తడి, రెండి, రెండిరేకులతో వివిధ అలంకరణ వస్తువులు, నాణుకు వస్తువులు, పోస్ట్ కేస్, పౌడర్ బాక్స్, పీక్ దాన్, పాందాన్ పేపర్ వెయిట్, టేబుల్ ల్యాంప్, హాంగింగ్ షేడ్ లైప్, కుషన్ టెయిర్ మాట్ బాక్స్ కేస్ మొదలైనవస్తువులను అద్భుతమైన కళా నైపుణ్యంతో ఆకర్షణీయమైన డిజైన్లతో తయారుచేస్తారు వీరు విగ్రహాలపైన వివిధ అలంకరణ వస్తువులపైన అంగుళం, అంగుళం మేరలో కూడా సున్నితమైన – లేఖలతో రకరకాల బొమ్మలను, డిజైన్లను తీర్చి దిద్దుతారు. వీరు ఎంతకు కావలసిన వరికరాలను వీరే తయారు చేసుకుంటారు ఒక్కసారి డిజైన్లను నట్టి వరికరాలను అప్పటి కప్పుడే తయారు చేసుకుంటారు.

షీట్ మెటల్ పనిలో శిక్షణ నిచ్చి మరికొందరు కళాకారులను తయారుచేసే ఉద్దేశ్యంతో ఆల్ ఇండియా హాండిక్రాఫ్ట్స్ బోర్డ్, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్, న్యూఢిల్లీ వారుత్సాహ ఆధ్వర్యంలో ఇచట షీట్ మెటల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయబడింది ప్రస్తుతం దీనిలో అయిదుగురు కళాకారులు శిక్షణపొందుతున్నారు ప్రభుత్వం వీరి పనిని గుర్తించి 1968లో వీరికొక సహకార సంఘాన్ని ఇచట ఏర్పాటు చేసింది. ఈ సహకారసంఘ అధ్యక్షులైన శ్రీ ఆదార్య షీట్ మెటల్

ల్యాంప్‌షేడ్ తయార్కి

ట్రైనింగ్ సెంటర్‌కు మాస్టర్ క్రాఫ్ట్స్‌మన్‌గా ఉన్నారు.

ఇచట తయారైన వివిధ కళా ఖండాలు హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ హాండిక్రాఫ్ట్స్ సేల్స్ ఎంపోరియం ద్వారా బొంబాయిలోని లేపాక్షి సేల్స్ఎంపోరియం ద్వారా బెంగుళూరులోని సేల్స్ ఎంపోరియంలద్వారా అమ్మడం జరుగుతున్నాయి

ఇటీవలే భారత ప్రభుత్వం 1970-71 సంవత్సరానికి గాను వివిధ కళలలో అరితేరిన 17 మంది కళాకారులకు అవార్డులను బహుకరించింది ఆంధ్రప్రదేశ్‌లో వివిధ కళల్లో అరితేరిన కళాకారులు ఎందరో ఉన్నారు. మరి ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క అవార్డు కూడా లభించకపోవడం దురదృష్టకరమే!

ఇంతటి కళానైపుణ్యంగల కళాకారుల ఆర్థికస్థితి బాగాలేదు ఒకప్పుడుశిల్పులను కళాకారులను రాజులు పోషించేవారు మరి నేడు? ఈబాధ్యతను సమాజం చేపటాలి అందరూ చేతి వనులను కళాకారులను గుర్తించి గౌరవించాలి. అధికంగా చేతితో తయారైన వస్తువులను కొనాలి కళాకారులకు, చేతివనివారలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని చేకూర్చాలి,

హంస దిభ కోపాఖ్యానము

(గతవారం తరువాయి)

ఇక ఇతని రెండవ విరుదు సాహిత్య రసపోషణుడు సాహిత్య రసపోషణ యనునది మన సాహిత్యమునందు లేదు సాహిత్య జగత్తు రసమయ జగతు. కనుక రసమే స్వయముగా సాహిత్య రూపము దాల్చి సహృదయాహ్లాది కారియై నొప్పుచుండ "సాహిత్య రసపోషణ" యనునది వేరే యుండదు. కాని ఈ కవి దక్షవర్తి తాను "సాహిత్య రసపోషణు"డని చెప్పకొనుటలో గల రహస్యము పంతీలించవలసి యుండును. సాహిత్య మనగానేమి? యను ప్రశ్నవై ప్రాచీన కాలముమండి నానా సిద్ధాంతములు జయలు దేరుచునే యున్నవి ప్రతిభావంతులైన కవులు ఆలంకారికులు తమకు తోచిన విధముగ సమర్థించి ఇది సాహిత్యమని నిరూపించినారు, అట్లే నాచన సోమన తాను భావించుకొనిన రసము తీర్చి దిద్దిన సాహిత్య ప్రపంచము అలౌకికానంద ప్రతిపాదితమై వెలయును అది పారలౌకికము అలౌకిక వేధా సంపన్నము సాహిత్యమందు రసముండును రసమనగా నేమి? అలౌకికానందము. బ్రహ్మానంద సహోదరము వంటిదని పలువురు నిర్వచించినారు కాని సోమన్న రసమును తానొక ప్రత్యేక దశయందు ప్రత్యేకముగా గ్రహించినాడు అది "రసో వైసః" అనునది. "రసో వైసః అనగా న్యాయముగా విశ్వసృష్టికిమూలమైన పరమాత్మ యనుట అట్టి రసమును తాను సాహిత్యమందు పోషించుచున్నాడు కనుక సోమన సాహిత్య రసపోషకుడైనాడు. ఈ కవికులావతంసము తన కావ్యమును భారతమని కనుబంధముగా భారత నాయకుడైన కృష్ణతత్త్వ నిరూపణార్థము రచించి హరిహరనాథునకే యంకిత మిచ్చెను. తనకుగల అపార విష్ణుభక్తినితడు. ఈ హరివంశము ద్వారా లోకమోహందు బాటుకొని సంపూర్ణ కృష్ణ గాథనెను పారలౌకికము లేదా తత్త్వమును కాంతా సమ్మితములైన కావ్యముద్వారా బోధించి జనావళికి జ్ఞాన భిక్షను ప్రసాదించి విశ్వకళ్యాణము నకై బద్ధకంకణుడైన మహాకవి నాచన సోమన తిక్కన్న గారిని తనకు ముందుగా నుంచుకొని శతకు విష్ణు పారమ్యముగా శ్రీకృష్ణ తత్త్వమును సర్వోపరిగా హరివంశమునందు చిత్రించెను ఇది ఇతని సాహిత్య రసపోషణ విధానము ఈ కథానము ద్వారా వాసి దిభకో వాఖ్యానమందు ఇతడెంతవరకు కృతకృత్యుడయ్యెనో పరిశీలించెదము

హంసదిభకులు హిమవన్నగ గ్రామనందు ఐదేడులు తపముజేసి పాకుపతిచేత అనేక వరములను, పాశుపతాస్త్రము ప్రథమ గణద్వయమును వడసిరి. ఈ వరములచే వారియందు అహంకారము హెచ్చినది అహంకారి మనగా తమకు సాటి ఇలలేరని భావించుట లేదా ఇతర మహాశక్తులను లెక్కచేయకుండుట ఈ అన్నదమ్ములకు శివుని వరములు వలనే అహంకారము ఎక్కువ స్థాయికి చరితజెందుట ఇచట గమనించ దగినది ఆ భావమునే వారు సాక్షాత్కారాయణమూర్తినే తృణీకరించిరి కారణము అహంకారము. మరి వీరి ఆగడము మెపుడు? అజ్ఞానాంధకారము పగాడముగా హృదయి లోకమందు ఆవరించినపుడు ఆ తమోధాత మందు జ్ఞానశూన్యుడు అస్సమించును ఇది విచిత్రముగా నున్నది ఏలన శివుడు స్వయముగా వారికి అనేకవరముల నిచ్చిన తర్వాత వారియందు ఏ మూలనో దాగియున్న ఈ తమోధాతము వెంటనే శక్తి వంతమై ఆత్మను కప్పివేసినది ఇది ఇట్లు జరుగునా? శివుడు లోకమంగళకారుడై హంసదిభకుల సజ్జనుల జేయుటకై వరములనొసంగునా?

